ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.13.02.2025 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో 56 శాతంగా ఉన్న బీసీలకు స్థానిక ఎన్నికల్లో 46 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.
2. రైతు భరోసా పథకం కింద మూడు విడతలుగా 44.82 లక్షల మంది రైతుల ఖాతాల్లో సుమారు 3 వేల 487 కోట్ల రూపాయలను తమ ప్రభుత్వం జమ చేసిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.
3. టెక్నాలజీ, ఇన్నోవేషన్ రంగాలలో హైదరాబాద్ గ్లోబల్ హబ్ గా మారిందని ఐటీ పరిశ్రమల శాఖల మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.
4. ఈ రోజు ప్రపంచ రేడియో దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ శ్రోతలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

----------------------

**PONNAM PRABHAKAR**

రాష్ట్రంలో 56 శాతంగా ఉన్న బీసీలకు స్థానిక ఎన్నికల్లో 46 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కరీంనగర్ లో

ఆయన ఈ రోజు విలేకలులతో మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవలసిన అన్ని రాజకీయ పార్టీలను కోరినట్లు తెలిపారు. బీసీల జాబితాలో కొత్తగా ముస్లీం దూదేకులను చేర్చలేదని, గతంలోనే గ్రామీణ ప్రాంతాల్లోని ముస్లీంలకు సంబంధించిన దూదేకుల కులాలు బీసీ జాబితాలో పొందుపరినట్లు గుర్తు చేశారు. కులగణనలో పాల్గొనని వారి కోసం ఈ నెల 16 నుంచి 28 వరకు మరోసారి సర్వే నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. బీఆర్ఎస్ నేతలు ఈ సర్వేలో పాల్గొని బీసీల పట్ల తమ చిత్తశుద్దిని నిరూపించుకోవాలని కోరారు.

**------------బైట్-------------**

**(PTC – KARIMNAGAR)**

------------------------

**BANDI SANJAY KUMAR**

రిజర్వేషన్ల అంశంలో  బీసీ కుల కేటగిరీ నుంచి ముస్లింలలోని దూదేకులను తొలగించాలని  కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్  రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించుకోవలసి ఉంటుందన్నారు. మతాల ఆధారంగా  రిజర్వేషన్లకు  బీజేపీ వ్యతిరేకమని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల వ్యవహారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంపై నెట్టడానికి  చూస్తుందని అన్నారు.

**(PN)**

-------------------

**THUMMALA NAGESHWARA RAO**

జనవరి 26 నుండి రైతు భరోసా పథకం కింద మూడు విడతలుగా నిధులు జమ చేశామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. ఎకరం నుంచి మూడు ఎకరాల వరకు మొత్తం 44.82 లక్షల మంది రైతులకు 3,487 కోట్ల రూపాయలను  జమ చేశామని ఒక ప్రకటనలో మంత్రి తెలియచేశారు. మిగిలిన వారందరికీ  త్వరలోనే నిధులు జమ చేస్తామని  వెల్లడించారు.  రైతు భరోసా సాయాన్ని వ్యవసాయ పెట్టుబడుల కోసమే వినియోగించుకోవాలని ఆయన రైతులకు సూచించారు.

**(PN)**

---------------------

**CM - MICROSOFT**

హైదరాబాద్ నగరం గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ (Microsoft) నూతన క్యాంపస్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ నగరం మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉందన్నారు. మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయన్నారు. మైక్రో సాఫ్ట్ భాగస్వామ్యంతో రాష్ట్రంలోని 500

పాఠశాలల్లో కృత్రిమ మేధ విద్యను ప్రవేశపెట్టడంతో పాటు పాలన ప్రజాసేవల కోసం కృత్రిమ మేధ ఉపయోగించనున్నామన్నారు.

**( SHANKAR)**

-------------------------

**BHONGIRI**

జిల్లాలో బర్డ్ ఫ్లూ కేసులు బయట పడలేదని  యాదాద్రి భువనగిరి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కృష్ణ తెలిపారు.  ఇప్పటికే అధికార యంత్రాంగం అప్రమత్తమై ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటుందన్నారు.  జిల్లాలోని బీబీనగర్, బొమ్మలరామారం, రామన్నపేట, భువనగిరి , పోచంపల్లి, తదితర మండలాల్లో అనుమానం ఉన్న శాంపుల్ సేకరించి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

**(PTC)**

-------------------------

**MEDARAM MINI JATHARA**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ చిన్నజాతర ఘనంగా ఆరంభమైంది. గత రాత్రి  మేడారం, కన్నెపల్లిల నుంచి అమ్మవార్ల పూజాసామగ్రి, ఇష్ట నైవేద్యాలతో డోలి వాయిద్యాల నడుమ నృత్యం చేసుకుంటూ పూజారులు గద్దెల వద్దకు చేరుకున్నారు. పూజలు నిర్వహించి అక్కడే రాత్రి జాగరణ చేశారు.  పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క వనదేవతలను దర్శించుకొని  మొక్కులు చెల్లించుకున్నారు.

**( పిటీసీ - ములుగు)**

-------------------------

**SINGARENI - MANCHIRYALA**

సింగరేణిలో ఉత్పత్తిని మరింతగా పెంచడానికి కార్మికులు చర్యలు తీసుకోవాలని సంస్థ సీఎండీ బలరామ్ కోరారు. మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా కే కే 5, కాసిపేట గనులను సీఎండీ  నిన్న రాత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...విద్యుత్ డిమాండ్ కు సరిపడా బొగ్గు సరఫరా చేయాల్సిన బాధ్యత కార్మికులందరిపై ఉందన్నారు.  గోదావరి ఖనిలో ఉన్న సింగరేణి ఆసుపత్రి ని సూపర్ స్పెషాలిటీగా ఆధునికరిస్తామన్నారు, సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ సిలబస్ ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.

**(PTC)**

-------------------------

**GCC GROWTH SUMMIT**

దేశవ్యాప్తంగా ఉన్న గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ ( జీసీసీ) లలో 20 శాతానికి పైగా హైదరాబాద్ లోనే ఉన్నాయని  ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. హైదరాబాద్ లో ఎకనామిక్ టైమ్స్ నిర్వహించిన జీసీసీ గ్రోత్ సమ్మిట్ లో మంత్రి ఈ రోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ..ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ అనుకూల విధానాల కారణంగా జీసీసీ సంస్థలు హైదరాబాద్ కు ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు. ఇటీవల వరల్డ్ ట్రేడ్

సెంటర్ అసోసియేషన్ సైతం తమ జీసీసీని నగరంలోని ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేయటానికి రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుందని తెలిపారు.టెక్నాలజీ, ఇన్నోవేషన్ రంగాలలో హైదరాబాద్ గ్లోబల్ హబ్ మారిందని, హైదరాబాద్ జీసీసీ లలో జీవశాస్త్రం, కన్సల్టింగ్, టెక్నాలజీ రంగాల వాటా అధికంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, జీసీసీ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

**(Shankar)**

------------------------

**RAJANNA SIRCILLA**

ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైసింగ్ ఇండియా - పీఎం శ్రీ కింద రాజన్న సిరిసిల్ల జిల్లాలో 16 పాఠశాలలను ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లాలో కేంద్ర పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో నిర్దేశిత అభివృద్ధి పనులు, మౌలిక వసతులు, తాగునీరు, కంప్యూటర్లు, సైన్స్ ల్యాబ్, స్మార్ట్ టీ.వి.లు, కిచెన్ గార్డెన్, సోలార్ పవర్ ప్యానెల్స్, సీసీ టీవీ కెమెరాలు, పుస్తకాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

**(PTC)**

-----------------------

**PM- REDIO DAY**

ఈ రోజు ప్రపంచ రేడియో దినోత్సవం జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ శ్రోతలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు తాజా సమాచారాన్ని తెలియజేయడం, వివిధ అంశాలపై ప్రేరేపించడం, అనుసంధానించడం, సంస్కృతి , సంగీతం, కథలు వినిపించడంతో సహా శక్తివంతమైన మాధ్యమంగా రేడియో దోహదపడుతుందన్నారు. ఈ నెల 23న జరగనున్న #MannKiBaat కోసం దేశ ప్రజలు తమ ఆలోచనలు, ఇన్‌పుట్‌లను తనతో పంచుకోవాలను ఈ సందర్భంగా ప్రధానమంత్రి ఆహ్వానించారు.

ప్రపంచ రేడియో దినోత్సవం సందర్భంగా ప్రసార భారతి ఛైర్మన్ - నవనీత్ కుమార్ సెహగల్ - తమ సందేశంలో వార్తలు, సమాచార వ్యాప్తి ద్వారా, దేశ సాంస్కృతిక, ఆర్థికాభివృద్ధిలో - రేడియో ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని అన్నారు.

**---------------బైట్ నవనీత్ కుమార్ సెహగల్ ---------**

ప్రపంచ రేడియో దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ డాక్టర్ ప్రగ్యా పాలివాల్ గౌర్ మాట్లాడుతూ.. దాదాపు తొమ్మిది దశాబ్దాల నుండి సమాచారం, విద్య, వినోదంతో - ఆకాశవాణి - శ్రోతలకు చేరువవుతోందని అన్నారు.

**---------------బైట్ డాక్టర్ ప్రగ్యా పాలివాల్ గౌర్ ---------------**

**PIB**

**------------------------------------**